సూర్య
నేటి దినపత్రిక
బుధవారం 21 ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

## మిరప సంవత్సరంగా 2023-2024

- ప్రకటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి
- ఈ ఏడాది అత్యుత్తమ పరిశోధనలతో మిరప రైతుకు అండగా నిలవాలని శాస్త్రవేత్తలకు పిలుపు



**నెల్లూరు, (కలెక్టరేట్) మేజర్ న్యూస్** డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 ఏడాదిని మిరప సంవత్సరంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. మంగళ వారం సాయంత్రం తాడేపల్లిగూడెం లోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన యూనివర్సిటీ నుంచి

మిగతా 2లో

## ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి.

ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ర్యాలీ



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు, ఆర్ టీ సీ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల చేస్తున్న ఉద్యమంలో భాగంగా మంగళవారం నెల్లూరు సర్వోదయా కాలేజ్ నుండి ర్యాలీ

మిగతా 2లో

# ద్వితీయ వర్ధంతి



## కీ॥శే॥ మేకపాటి గౌతమ్ రెడ్డి గారు

దివంగత మంత్రివర్యులు - ఆంధ్రప్రదేశ్

జననం 02.11.1971

మరణం 21.02.2022

ప్రతి ఒక్కరినీ ప్రేమగా పలకరించి,
పెద్దలను ఎంతగానో గౌరవించి ప్రజా సమస్యలను పరిష్కరించి
మంచితనం మూర్తీభవించి, మానవత్వం మేళవించి,
అందరి మన్ననలను పొందిన అందరి వాడివైన
మనసున్న మా రాజుకు ద్వితీయ వర్ధంతి శ్రద్ధాంజలి.

ఇట్లు : మేకపాటి కుటుంబ సభ్యులు
బంధుమిత్రులు & అభిమానులు

### సాంస్కృతిక కార్యక్రమాలు

| ప్రవచన కర్త : | భక్తి గీతాలు : | భరతనాట్యం : |
|---|---|---|
| బ్రహ్మశ్రీ డా॥ మాడుగుల నాగఫణిశర్మ గారు | ధనుంజయ్, లిప్సిఖ, హరిణి, సాయిచరణ్ | శ్రీమతి మహేశ్వరి గారిచే |

ద్వితీయ వర్ధంతి: తేది. బుధవారం (21-02-2024) ఉదయం 9 గంటలకు ఉదయగిరిలోని శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో జరుగును.

# మిరప సంవత్సరంగా 2023-2024

వర్చువల్ గా నిర్వహించిన కార్యక్రమానికి నెల్లూరు డైకస్ రోడ్ లోని క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలోనే మన రాష్ట్రంలో అత్యధికంగా మిరపపంట సాగవుతుం దని, మన పంటకు మంచి గుర్తింపు ఉందని చెప్పారు. డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు 2023-24 సంవత్సరాన్ని మిరప ఏడాదిగా ప్రకటించాలని నిర్ణయించడం హర్షణీయమని, ఈ ఏడాది పాటు మిరప సాగుపై అత్యుత్తమ పరిశోధనలు చేపట్టి రైతులకు మేలు చేకూరేలా ఫలితాలు సాధించాలని శాస్త్రవేత్తలను కోరారు. ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా, చీడపీడలను తట్టుకునేలా, తక్కువ ఖర్చుతో రైతుకు ఎక్కువ లాభం వచ్చేలా నాణ్యత ప్రమాణాలతో సరికొత్త మిరప వంగడాలను తయారు చేయడంపై శాస్త్రవేత్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని, అదే తరహాలో రైతులకు నమ్మకం, విశ్వాసం కలిగించేలా శాస్త్రవేత్తలు మిరప సాగుపై అధ్యయనం చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఇప్పటికే వైయస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం పరిధిలోని లాం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు 21 నూతన మిరపవంగడాలను అభివృద్ధి చేశారని, ఇందులో ఏడు రకాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయని మంత్రి చెప్పారు. మిరపలో తెగులు నివారణ, వైరస్ అరికట్టడం, చీడపీడల నివారణకు అనేక చర్యలు చేపట్టామని, సమగ్ర యాజమాన్య పద్ధతులు, రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా అధిక దిగుబడును సాధించడంలో శాస్త్రవేత్తల కృషి అభినందనీయమన్నారు. మన రాష్ట్రంలో 7.32 లక్షల హెక్టార్లలో 20 లక్షల టన్నులకు పైగా మిరప పంట దిగుమతి అవుతుందని, దీనిని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు చేస్తున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి ఎక్కువగా మిరప పంట ఎగుమతి అవుతుందన్నారు. డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ ఏడాది మిరప పంట సాగుపై విస్తృతంగా పరిశోధనలు కొనసాగించి రైతులకు అన్ని విధాల మేలు చేకూరేలా కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వర్చువల్ గా ఉద్యానవన శాఖ కమిషనర్ ఎస్ ఎస్ శ్రీధర్, యూనివర్సిటీ నుంచి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జానకిరామ్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా

**- జిల్లాలో 490 మంది కొత్త జంటలకు**

**రూ. 4.09 కోట్లు జమ**

**- ఆడపిల్లల పెళ్లి తల్లిదండ్రులకు**

**భారం కాకుండా ఆర్థిక సాయం**

**- ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి**



**నెల్లూరు, (కలెక్టరేట్ )మేజర్ న్యూస్** పేదరికం నుండి బయటపడాలంటే చదువే బ్రహ్మాస్త్రమని భావించిన ముఖ్యమంత్రి ఆ దిశగా బాలికా విద్యను ప్రోత్సహిస్తూ, ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా వుంటూ అమలు చేస్తున్న వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా పథకాలు పేద కుటుంబాల్లో సంతోషాలను నింపుతున్నాయని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.
మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీతోఫా పథకాలకు సంబంధించిన ఆర్థికసాయాన్ని తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ యం హరినారాయణన్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జిల్లాలోని 490 జంటలకు సంబంధించిన4.09 కోట్ల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆడపిల్లల తల్లిదండ్రుల ఖాతాల్లో సీఎం జమ చేశారన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్, నవంబర్, డిసెంబర్లో వివాహాలు చేసుకున్న వివిధ వర్గాల వారికి ఈ ఆర్థిక సాయం అందజేశారన్నారు. నిరుపేద తల్లిదండ్రులు వారి పిల్లల వివాహాన్ని గౌరవప్రదంగా చేసేందుకు, అందుకుగాను అప్పులపాలు కాకుండా ఉండేందుకు సామాజిక బాధ్యతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాది తోఫా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పదవ తరగతి అర్హతగా నిర్ణయించినందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదువుకుంటారనే సదుద్దేశంతో పథకాలను రూపొందించారన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ఆడపిల్లలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయోపరిమితిని విధించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సచివాలయాల ద్వారా ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నట్లు ఆయన చెప్పారు.
ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి సాంబశివారెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, ఏస్సీ సంక్షేమ సాధికారిత అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మా కుటుంబంలో వెలుగులు నింపిన సీఎం జగనన్న**
**షేక్ షాజిద, రంగనాయకులపేట, నెల్లూరు**

షాదీతోఫా పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని నేను కూడా లబ్ధిదారుని గా అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. నా భర్త రేషన్ బియ్యం వాహనం డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ప్రతినెలా రూ. 18వేలు ప్రభుత్వం జీతం గా ఇస్తుంది. మా అత్తమ్మకు ప్రతి నెల పింఛన్, చేయూత వంటి పథకాలు అందుతున్నాయి. మాలాంటి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందాన్ని రెట్టింపు చేసిన జగనన్నకు మా జీవితమంతా ఋణపడి ఉంటాను.

**ప్రతి కుటుంబంగా సంతోషం జీవిస్తోంది**
**దామెర్ల కమల, గంగవరం, కోవూరు మండలం**

నేను ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నాను. జగనన్న సీఎం అయిన తర్వాత ప్రతి కుటుంబంలో సంతోషం రెట్టింపు అయింది. ఎటువంటి లంచాలకు తావు లేకుండా పెద్ద మొత్తంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇటీవలే వివాహమైన నాకు ఎవరు చుట్టూ తిరగకుండానే లక్ష రూపాయలు కళ్యాణమస్తు పథకం ద్వారా అందించడం ఊహించలేకున్నాను. జగనన్నే మళ్లీ సీఎంగా ఉండాలని, పేదల జీవితాల్లో వెలుగులు ఇలాగే కొనసాగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన గూడూరు మున్సిపల్ కమిషనర్.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడు తూ, ఈరోజు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలతో ఈరోజు గూడూరు పట్టణంలోని, పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేవా, టాయిలెట్లలో లైట్లు, పోలింగ్ కేంద్రాలలోకి వెలుతురు బాగా వచ్చేలా కిటికీలు ఉన్నాయా లేవా అని పరిశీలించినట్లు గూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా, అన్ని వస తులను ఏర్పాటు చేస్తున్నామని, ఈరోజు పట్టణంలోని 46 పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని గూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. గూడూరు పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో, ఎంఈఓ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను సచివాలయం సెక్రటరీలతో, మున్సిపల్ అధికారులతోసందర్శించడం జరిగింది. అలాగే వికలాంగులకు, వృద్ధులకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయవలసిందిగా, జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వాటిని గుర్తించి, ఆ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూస్తామనిగూడూరు మున్సిపల్ కమిషనర్తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ తో పాటు, గూడూరు మండల విద్యాశాఖ అధికారి 2, కోడూరు మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, గూడూరు మండల కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు..

## ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జే ఏ సీ వైస్ చైర్మన్, ట్రెజరీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ శోభన్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరి అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. 11 వ పీ ఆర్ సీ పెండింగ్ బకాయిలు అయిన డీ ఏ ఎరియర్స్ తో పాటు రావలసిన డీఏ లు, డీ ఆర్ లు, 3 సంవత్సరాలుగా ఆగిపోయిన 3 సరెండర్ లివ్ డబ్బులు, మెడికల్ రీ ఇంబర్స్మెంట్ నగదును తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు

ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలైన సీ పీ ఎస్ ఉద్యోగులను ఓ పీ ఎస్ ఉద్యోగులుగా చేస్తానన్నారు కానీ దాని మీద ఇప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు

ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకటస్వామి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కరించకపోతే పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమములో యు టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ, ఆర్ టీ సీ నాయకులు లూక్సన్, పీ ఎస్ రెడ్డి, టీచర్స్ సంఘ నాయకులు సురేంద్ర రెడ్డి, పిచ్చిబాబు, వెంకట శేషులు, శర్మ, దశరథ రామయ్య, హాజరత్తయ్య, ట్రెజరీ నాయకులు కిరణ్, రమణా రెడ్డి, పెన్నరర్లు గౌస్, ఖాసీం, నరసింహ చారి, డిపార్ట్మెంట్ నాయకులు అశోక్,ఎన్ గిరిధర్,రాజేంద్ర ప్రసాద్, కరుణమ్మ, వరలక్ష్మి, లక్కాకుల పెంచలయ్య పాల్గొన్నారు

## మండలంలో టీడిపి నాయకుల విస్తృత స్థాయి సమావేశం.



**బోగోలు మేజర్ న్యూస్:** బోగోలు మండలం టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో మంగళవారం టీడిపి నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రానున్న 2024 ఎన్నికలలో టీడిపి పార్టీ నీ గెలిపించుకునీ నారా చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రిగా కావలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి నీ గెలిపించుకోవాలని టీడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు అన్నారు. ఈ సమావేశంలో కావలి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి దగ్గుమాటి వెంకట కావ్య కృష్ణారెడ్డి, మాజీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటీ నాగేశ్వరరావు, బీదా గిరి, లెల్లపల్లి సుధీర్, టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకాడులో వాలంటీర్ లకు శాసనమండలి సభ్యులు ద్వారా అవార్డుల పంపిణీ

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని వాలంటీర్ లకు వందనం కార్యక్రమం మంగళవారం వాకాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ మేరిగ మురళిధర్ చేతులు మీదుగాసేవా మిత్ర,సేవా రత్న, సేవా వజ్ర అవార్డు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేరీగ మురళి మాట్లాడుతూ గ్రామాల్లో వాలంటీర్ ల సేవలు అమోగం అన్నారు. వారి సేవలు అలాగే కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపినాథ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకటరమణయ్య, కారికటి నిర్మల,వాకాడు సర్పంచ్ వెంకట రత్నమ్మ వైకాపా నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి,దువ్వూరు అజిత్ రెడ్డి,ఏనుగు సుధాకర్ నాయుడు పెళ్లూరు రాజారెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, దువ్వూరు భార్గవ్ రామ్,

## శివాలయంలోశాస్త్రోక్తంగా మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

-మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వలన మహా పాప, అతి పాతక, ఉప పాతకములన్నీ నశించి పోతాయి : వేదపండితులు

-పండితుల మంత్రోచ్ఛారణ నడుమ వైభవంగా సాగిన సామూహిక కుంకుమార్చన

-కుంకుమార్చన అఖండ సౌభాగ్యాన్ని, భర్తలకు దీర్ఘాయువును ఇస్తుంది

-శివాలయ ప్రధాన అర్చకులు పీ.బీ.ఎస్.వి ప్రసాద్, వేద పండితులు శివకుమార్, రమేష్,మనోహర్,కుమార్ స్వాముల వెల్లడి

-పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళా భక్తులు





**పొదలకూరు మేజర్ న్యూస్ ..** పట్టణంలోని పురాతన శివాలయంలో మాఘమాసం, ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శివకేశవలకు ప్రీతికరమైన భీష్మ ఏకాదశి రోజున మంగళవారం రామలింగేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ,అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి పంచామృత అభిషేకం,మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామివారికి... క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, నారికేళ అభిషేకం, గంధం, విభూతి, పళ్ల రసాలతో అభిషేకం, బిల్వార్చన చేపట్టారు. ఈ సందర్భంగా శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి తదితర పదకొండు ద్రవ్యాలతో పదకొండు సార్లు రుద్రం, నమక చమక మంత్రసహితంగా శివాలయ ప్రధాన అర్చకులు పీ.బీ.ఎస్.వి ప్రసాద్, వేద పండితులు శివకుమార్, రమేష్,మనోహర్,కుమార్ స్వాములు అభిషేకించారు. ఈ మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వలన మహా పాప, అతి పాతక, ఉప పాతకములన్నీ నశించి పోతాయన్నారు. ఆ పరమేశ్వరానుగ్రహానికి పాత్రులవుతారన్నారు. మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం శుభ ఫలితాలను ఇస్తుందని పండితులు తెలిపారు. అనంతరం సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్ర మాలు జరిగాయి. ఆ తల్లిని ప్రసన్నం చేసుకోవాలంటే కుంకుమార్చనకు మించినది లేదని పండితులు తెలిపారు. కుంకుమార్చన మనకు అఖండ సౌభాగ్యాన్ని, భర్తలకు దీర్ఘాయువును ఇస్తుందన్నారు. ఆ కుంకుమ ఎరుపు ప్రతి స్త్రీ జీవితంలో వైధవ్యమనే చీకటిని పోగొట్టే అఖండ మార్తాండుని అద్భుతమైన వెలుగు అని,ఏ ఇంట నిరంతరం కుంకుమార్చన జరుగుతుందో అది అమ్మవారి స్థానమౌతుందన్నారు. అర్చన చేసేవారి నాలుకపై అమ్మ కొలువై ఉంటుంది అనేది శాస్త్రవచనమని భక్తులకు వెల్లడించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామి,అమ్మవారగలను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మధ్యాహ్నం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వరప్రసాద్, చొప్పా వెంకటేశ్వర్లు,న్యా మంజుల జయమూర్రి రెడ్డి, హరి,సోమా భాస్కర్, కోటపాటి.కృష్ణమ నాయుడు,జనకల.శ్రీను, గుర్రం.భాస్కర్,మందా.రామిరెడ్డి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ వైరస్ విస్తృత తనిఖీలు

## - పశు వైద్య ఉప సంచాలకు



**గూడూరు, మేజర్‌న్యూస్** బర్డ్ ఫ్లూ వరస్ పట్ల ప్రజలు అప్రమ్మత్తంగా ఉండాలని పశు వైద్య ప్రాంతీయ ఉప సంచాలకు డాక్టర్ సురేష్ తెలిపారు. నెల్లూరు జిల్లా పరిధిలో బర్డ్ ఫ్లూ వైరస్ బయట పడడంతో ఇక్కడ అప్పమ్మత్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రాంతీయ పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ఉప సంచాలకులు డాక్టర్ మృణాలిని, డాక్టర్ సుధారాణి ఆద్వర్యంలో సిబ్బంది గూడూరు, బాలాయపల్లి, పట్టణంలోనూ కోళ్లు, దుకాణాలు, పెంపకం షెడ్ల నందు నమూనాలు సేకరింఇ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గూడూరు పరిధిఓలని పలు ప్రాంతాల్లో సేకరించిన నమూనాల్లో ఎటువంటి వ్యాధి లక్షణాలు నిర్ధారణ కాలేదన్నారు. పక్క జిల్లాలో వ్యాధి నిర్ధారణ అయినందున సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమ్మత్తంగా ఉండాలని సూచించారు. ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా సమర్ధంగా ఎదుర్కొనేందుకు గూడూరు, బాలాయపల్లి పరిధిలోని పశు వైద్యులతో ర్యాపిడ్ రెస్పాన్స్ బృంధాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి ఆందోళన లేకుండా కోడి మాంసం, గుడ్లు వినియోగించవచ్చని తెలిపారు. ప్రజలు కూడ ఎలాంటి సమాచారమైన దగ్గరలోని సచివాయంలో తెలియచేయాలని సూచించారు.

# ముస్లింల స్మశాన వాటికకు వినతి



**కోట, మేజర్ న్యూస్** మండల పరిధిలోని చిట్టేడు గ్రామంలో అంకమ్మ మిట్ట నందు నివాసం ఉంటున్న ముస్లిం మైనారిటీలు స్మశాన వాటిక, రంజాన్, బక్రీద్ పర్వదినాలలో ప్రార్థనలు జరుపుకొనుటకు సంబంధించి తాసిల్దార్ నాగరాజారావుకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీలు మాట్లాడుతూ చిట్టేడు గ్రామంలోని అంకమ్మ మిట్ట నందు మా పూర్వీకులు సుమారు 100 సంవత్సరముల నుండి మా ఆధీనంలో ఉన్న 2 ఎకరాల 20 సెంట్లు భూమిలో స్మశాన వాటిక, రంజాన్, బక్రీద్ పర్వదినాలలో ప్రార్థనలుజరుపుకొనుచున్నామన్నారు. మాకు చెందిన ఈ భూమిని అదే గ్రామంలో వేరే వారికి ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మాకు జరుగుచున్న అన్యాయాన్ని మీ దృష్టికి తెస్తున్నామన్నారు. సున్నితమైన ఈ అంశాన్ని పెద్ద మనసుతో మాకు న్యాయం చేయవలసినదిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ ,కోట బిట్టు -3 ఎంపీటీసీ షేక్ శంషుద్దీన్, నాయబ్ రసూల్, రఫీ ,చిట్టేడు గ్రామ ముస్లిములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి .



గూడూరు రూరల్.మేజర్ న్యూస్. గూడూరు పట్టణంలోని రాజా వీధిలో వెలిసియున్న. శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో మంగళవారం భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ . భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు . విష్ణు సహస్రనామ పారాయణం. ఉదయం మొదలు రేపు ఉదయం వరకు కొనసాగుతుంది. ప్రత్యేక భక్తులు స్వామివారిని విశేషముగా దర్శించుకున్నారు.

# సాధారణ ఎన్నికలకు బిఎల్ఓలు సన్నద్ధం కావాలి



**కోట, మేజర్ న్యూస్** రాబోయే సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని తహసిల్దార్ నాగరాజారావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో కలసి బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలలో తగిన నీరు, విద్యుత్ ,ఫర్నిచర్ వంటి వాటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ రావు , ఆర్ ఐ ప్రశాంత్, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్ , బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

# విద్యతో పాటు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలి-డాక్టర్ చైతన్య



**దొరవారిసత్రం( సూర్య) మేజర్ న్యూస్:-**ప్రతి విద్యార్థి విద్యాభ్యాసంతో పాటు, వారి ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని దొరవారి సత్రం పి హెచ్ సి వైద్యాధికారి వి చైతన్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ఎం జె పి గురుకుల పాఠశాలలో ఆరోగ్య సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాధారణ వ్యాధులకు చికిత్స అందించారు. టైఫాయిడ్ అనుమానిత విద్యార్థులను పీహెచ్సీలో రక్త పరీక్షలు చేయించుకోవాలని రెఫర్ చేశారు. ప్రతి విద్యార్థి అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. శారీరక పరిశుభ్రత పాటించి గజ్జి, తామర వంటి వ్యాధులను దూరం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి మౌనిక, ఏఎన్ఎం డోరతి, శ్రావణి, హెచ్ ఎ సుధాకర్, గురుకుల కళాశాల స్టాఫ్ నర్స్ రెడ్డమ్మ,మోనిషా పాల్గొన్నారు.

## కమీషనర్‌ను సన్మానించిన “సూరా”



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లాను మంగళవారం స్థానిక 20వవార్డు మున్సిపల్ కౌన్సిలర్ , ఆత్మకూరు నియోజకవర్గ ప్రవేటు టీచర్స్‌అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సూరా భాస్కరరెడ్డి ఘనంగా సన్మానించారు. ఫజులుల్లాను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించిన భాస్కరరెడ్డి ఆయనను అభినందించారు. ఆత్మకూరులో ఎన్నికల సందర్భంగా కమీషనర్‌గా నియమితులుకావడం సంతోషకరమని, విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణసహకారమందిస్తామని సూరా పేర్కొన్నారు. మున్సిపాలిటీలో పలు సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, అనుభవజ్ఞులైన కమీషనర్ పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని సూరా కోరారు. తనవంతుగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్, ఆత్మకూరు నియోజకవర్గ ప్రవేటు టీచర్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, సూరా అనుచరులు ఆనంద్, అనంత్, ఖదీర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## జనాల మధ్య జంతువుల బెడద

### -తరచూ చిన్నారులపై గోమాతల దాడులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో జనావాసాల మధ్య, ప్రధాన రహదారులపై జంతువుల బెడద తీవ్రంగా ఉందని, అసౌకర్యంగా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల క్రితం ఓ బాలుడిని ఆవు తీవ్రంగా పొడిచి గాయపర్చింది. ఇటీవల కూడా అదేమాదిరిగా ఒక బాలుడిని ఆవు పొడిచి గాయపరిచిందని చెబుతున్నారు.నివాసాల మధ్య, ప్రధానరోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంగా పందులు, కోతులు, ఆవులు, మేకలు, కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తుంటాయి. పందులను నివాసాలకు దూరంగా తరలించాలని అధికారులు ఎంతగా యత్నించినా ఫలితం లేకుండా ఉంది. నివాసాలమధ్య, రోడ్లపై, కాలువల్లో పందులు సంచరిస్తూనే ఉన్నాయి. పందుల సంచారంపై నిషేధం కూడా విధించారు. పందులను నివాసాలకు తూరంగా ఉంచాలని గతంలో పట్టణ శివార్లలో 5ఎకరాలు భూమిని కూడా ప్రభుత్వం సమకూర్చింది. అక్కడ బోరు తదితర ఏర్పాట్లు కూడా గావించారు. అయినా పందులను తరలించడం ఎవరి తరం కావడం లేదు. ఇక అక్కడక్కడా కోతులబెడద తీవ్రంగా ఉండగా జెఆర్‌పేట, కొలగానిసత్రం ప్రాంతాల్లో మరింతతీవ్రంగా ఉంటూ జనాలు ఆందోళనకు గురవుతున్నారు. ఈప్రాంతంలో చింతచెట్లు అధికంగా ఉండడంతో కోతులు పెద్ద సంఖ్యలో ఆ చెట్లపై ఉంటున్నాయి. నిత్యం ఏమాత్రం భయం లేకుండా జనాలున్నా వారిమధ్య నుండే పరుగులు తీస్తుండడం, ఇళ్ళలోకి దూరడం, తినుబండారాలు, పండ్లు, కూరగాయలు ఎత్తుకెళ్ళడంతోపాటు మిగతా వస్తువులను చిందరవందర చేస్తుంటాయి. ఈకోతులు ఇళ్ళలో వస్తువులు తదితరాలను తీసుకెళ్ళి నష్టపెడుతుండడంతోపాటు మిద్దెలపైకెక్కి డిష్, టెలిఫోన్‌వైర్లు తెంచివేస్తూ తీవ్ర నష్టం కల్గిస్తున్నాయి. చిన్నారులు మరింతగా భయపడుతుంటారు. మహిళలు కూడా కోతులు ఇళ్ళలోకి దూరిన సమయంలో భయభ్రాంతులకు గురవుతుంటారు. ఈకోతులు పగలంతా నానా భీభత్సం సృష్టిస్తున్నాయి. ఆవులు రోడ్లపై ఉంటూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించడంతోపాటు నివాసాలమధ్య కూడా సంచరిస్తుండడంతో అందరికీ అసౌకర్యంగా, పిల్లలకు, వృద్ధులకు ఆందోళనకరంగా ఉంటోంది. ఊరకుక్కలు కూడా రోడ్లమీద, జనాల మధ్య సంచరిస్తుండడంతో ఇబ్బందిపడుతున్నారు. రోడ్లపై మేకలను కూడా వాటి యజమానులు వదులుతుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉంటోంది. సంబంధిత అధికారులు ఈపరిస్థితిని తీవ్రంగా పరిగణించి తగు చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# దాడులకు నిరసనగా గళమెత్తి కదంతొక్కిన జర్నలిస్టులు











### -ముక్తకంఠంతో ఖండించిన పార్టీలు,ప్రజాసంఘాలు

### -హెూరెత్తిన ర్యాలీ, ధర్నా , మానవహారం

### -ఆర్డీవోకు వినతిపత్రం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి సభలో జర్నలిస్ట్‌పై అత్యంత పైశాచికంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ ఆత్మకూరులో మంగళవారం జర్నలిస్టులు గళమెత్తి కదంతొక్కగా వివిద పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఈసంఘటనను తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపియుడబ్ల్యుజె) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు జర్నలిస్టులు, వారికి మద్ధతుగా పాల్గొన్న తెలుగుదేశం, జనసేన, సిపిఎం, బిజెపి, ఏబివిపి, వివిద ప్రజా,స్వచ్చంద సంఘాల ప్రతినిధులు స్థానిక బిఎస్‌ఆర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి అధికారపార్టీకి వ్యతిరేకంగా, దాడులను ఖండిస్తూ పెద్దఎత్తున నినాదాలతో హెూరెత్తించారు. అక్కడనుండి బ్యానర్లు చేతబూని నినాదాలు చేసుకుంటూ ఆర్డీవో కార్యాలయంకు చేరుకొని అక్కడ గంటపాటు ధర్నా నిర్వహించారు. ఏపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, ఏబివిపి జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి, తెలుగుదేశం మండల అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య,మర్రిపాడు మండల టిడిపి నాయకుడు సురేష్, క్రెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాగాల శ్రీహరి, ఏపియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు బి.వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ చాంద్‌బాషా, తదితరులు ప్రసంగించారు. వైసిపి పాలనలో జర్నలిస్టులపై దాడులు అధికమయ్యాయని, భౌతికదాడులతో భశయోత్పాతం సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేశారని, పత్రికాస్వేచ్చను కారాశారని వారంతా తీవ్రంగా దుయ్యబట్టి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో మున్నెన్నడూలేని విధంగా దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, సాక్షాత్తు ముఖ్యమంత్రి సభలోనే జర్నలిస్టుపై అత్యంత పైశాచికంగా, రాక్షసత్వంగా దాడిచేసి తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సమయం కోసం వేసి ఉన్నారని, జర్నలిస్టులపై బౌతికదాడులకు పాల్పడిన వారికి తగిన గుణపాఠం చెబుతారని వారు విమర్శించారు. వెంటనే జర్నలిస్టులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని, ఈ దాడి సంఘటనలో తూతూమంత్రంగా కాకుండా వీడియోల ఆధారంగా అసలైన నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి దుర్మర్గపు సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారంతా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారంతా స్థానిక ఆర్డీవో కె.మధులతకు ఒక వినతిపత్రం అందజేసి రాప్తాడు సంఘటనపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. తనవంతుగా తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని మధులత హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.వి.సుబ్బారావు(బాబు), మొహ్మద్ రహమత్‌అలీ, తెలుగుదేశం నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, వల్లూరు వెంకటరమణారెడ్డి, గోరీ షబ్బీర్, గొరిపర్తి నాగభూషణమ్మ, పాలేటి శేషారెడ్డి, చంద్రపాటి మంగమ్మ, తోడేటి వెంకటయ్య, పి.రమణయ్య, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, ఆర్‌పిడిఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సిద్ధం పెంచలనరసయ్య, వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి అనచరగణం, దర్గాకమిటీ మాజీ చైర్మెన్ గోరీ సుల్తాన్, పలువురు టిడిపి,బిజెపి,సిపిఎం,జనసేన నాయకులు, కార్యకర్తలు, ఏబివిపి నాయకులు, కార్యకర్తలు, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, మర్రిపాడు, సంగం, చేజర్ల మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, యుట్యూబ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసులకు చెట్టే షెల్టర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అంబేద్కర్‌నగర్ వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలన్న వారి అభ్యర్థన కంఠశోషగానే ఉందని వాపోతున్నారు. కాలనీ బస్టాండు వద్ద ఒక రచ్చబండ ఉండగా మధ్యలో ఉన్న ఒక చెట్టే బస్‌షెల్టరుగా వినియోగించుకుంటున్నారు. ఎండల్లో సరే కానీ వర్షాకాలం ఈచెట్టు క్రింద తడిసిముద్ధవుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్ళనుండి తమ బస్టాండు వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులైనా తమ అసౌకర్యం, అవస్థ గుర్తించి ఒక బస్‌షెల్టరు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## కావలి దివ్యాంగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి దివ్యాంగుల రాష్ట్ర నాయకులు మండవ.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక ముసునూరు దివ్యాంగుల కాలనీలో మంగళవారం దివ్యాంగులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర దివ్యాంగుల నాయకులు మండవ వెంకట్రావు మాట్లాడుతూ ,కావలి పట్టణంలోని దివ్యాంగుల కాలనీకి మౌలిక వసతులు అలాగే దివ్యాంగులకు రావాల్సిన ప్రభుత్వ పరంగా రావాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా అంది ఎందుకు కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇన్చార్జిలు పట్టించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ నాయకులు మొగిలి కలయా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం. కావలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త కావ్యా కృష్ణారెడ్డి గెలుపు కూడా ఖాయం అని ఆయన రాకతో కావలి నియోజకవర్గం కనకపట్నం గా మారస్తాడని దివ్యాంగులకు న్యాయమైన కోరికలు తీర్చేందుకు అన్ని విధాల సమస్యలు పరిష్కరించేందుకు సహకరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు కావలి పట్టణ దివ్యాంగుల అధ్యక్షులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## టిట్కో ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి. సిపిఎం



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఒకటో వార్డు మద్దూరుపాడు వద్ద గతంలో నిర్మించిన 200 టిట్కో ఇల్లు పూర్తయి ఉన్నాయి ఇటీవల కాలంలో కొంతమంది ప్రజలు అక్కడ నివాసం ఉంటున్నారని అక్కడ కనీస వసతులు కూడా లేవని వారికి కావాల్సిన కనీస మౌలిక వసతులను కల్పించాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ కమిషనర్ ఈ శ్రావణ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, టిట్కో ఇళ్లలో కొద్ది మంది ప్రజలు నివాసం ఉంటున్నారని, ఈ ఇళ్ల చుట్టూ ప్రహరీ గోడ లేనందున చీకటి పడితే నిర్మానుషంగా ఉంటుందని, పాములు ఇతర క్రిమి కీటకాలు తిరుగుతున్నాయని, భద్రత లేనందున వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, వీధిలైట్లు కూడా సక్రమంగా వెళ్ళకపోవడంతో చీకటిలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని, అంతేకాకుండా పిల్ల చుట్టుపక్కల పిచ్చి చెట్లు గడ్డి పెరిగి అడవిని తలపిస్తున్నాయని చీకటి పడితే ఇక్కడ ప్రజలు వీధుల్లో తిరిగే పరిస్థితి లేదని అలాగే త్రాగునీరు సరఫరా కూడా రెండు రోజులకు ఒకసారి జరుగుతున్నందున కూలి పనులు చేసుకొనే పేదలకు నీటి కష్టాలు తప్పడం లేదని సంవత్సరాల తరబడి అక్కడ నివాసముంటున్న ప్రజలకు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ స్పందిస్తూ వీలైనంత త్వరగా అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదిక పైన చర్యలు తీసుకుంటున్నట్లు తీసుకుంటామని తెలిపారు.

# నిరు పేద యువతుల వివాహాలకు కొండంత అండ "వైఎస్సార్ కళ్యాణమస్తు.






## వైఎస్సార్ షాదీ తోఫా" - తిరుపతి ఎంపీ గురుమూర్తి

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ.78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్ గా తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ,మేయర్ డా.శిరీష, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వధూవరులకి ఎంపీ గురుమూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలు నిరుపేధ యువతుల తల్లి తండ్రులకు కొండత అండ అని తెలియజేశారు. అలాగే పదవ తరగతి చదువుకున్న వారిని అర్హులుగా ప్రకటించడం వలన వారిలో అక్ష్యరాస్యత పెరుగుతుందని ఇటువంటి మంచి పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలిచి మరోసారి ఆయనని ముఖ్యమంత్రిగా చేయనుకోనేందుకు అందరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# శ్రీసిటీలో మెడికవర్ క్లినిక్ ప్రారంభం.



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ వారి నూతన మెడికవర్ క్లినిక్ సోమవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. స్థానిక షాపింగ్ ఆర్కేడ్ లో ఏర్పాటు చేసిన క్లినిక్ ను శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించగా, మెడికవర్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, ఆంకాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ భిందు భార్గవ్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సతీష్ కుమార్, శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ తదితరులు పాల్గొన్నారు. వారంలో అన్నిరోజులు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్లినిక్ పనిచేస్తుందని మెడికవర్ మార్కెటింగ్ హెడ్ సతీష్ కుమార్ ఈ సందర్భంగా వివరించారు. రెగ్యులర్ డ్యూటీ డాక్టర్ తో పాటు రోజుకొకరు వంతున వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఈ క్లినిక్ కు అనుసంధానం చేయబడి అత్యవసర చికిత్సలలో భాగంగా మరింత మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. క్లినిక్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ పరిధిలో ఆరోగ్య వైద్య సదుపాయాలలో భాగంగా మరో క్లినిక్ ప్రారంభం కావడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ఈ ప్రాంతంలో నివాసముంటున్న పరిశ్రమల ఉద్యోగులు ఈ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మనిర్భరత స్ఫూర్తితో పనిచేసే చోటే అన్ని సామాజిక వసతులు అందుబాటులో వుండేలా ప్రణాళికలు రచిస్తూ తాము ముందుకు సాగుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని నివాస, విద్య, వైద్య, ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# వైయస్సార్సీపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో బీద మస్తాన్రావు ప్రతిజ్ఞ.







**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో మంగళవారం కావలి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు ఇన్చార్జిలు వార్డ్ ఇన్చార్జిలు తో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ, మూడోసారి ముచ్చటగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అందరూ కలిసికట్టుగా పనిచేసే గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడుతూ, తన సొంత గ్రామము ఇసుకపల్లిలో ఈసారి ఎమ్మెల్యే రామిరెడ్డికి 2000 ఓట్ల మెజార్టీ తెచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నట్లు లేని పక్షలో ఇక రాజకీయాల్లో విరామం ప్రకటిస్తామని తెలిపారు. అనంతరం ఆయన ఆసక్తికర సూచనలు ఇచ్చారు కొన్ని పత్రికలు పదేపదే అవస్తవాలతో దుష్ప్రచారం చేస్తున్నాయని పూర్తిగా ఆ పార్టీ కరపత్రాల మారిపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్ష పార్టీలు రోజుకో ఇన్చార్జిలంటూ అయోమయం కాగా వైసీపీ కార్యకర్తలు అబద్ధాల ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలని ఆ గ్లోబల్ ప్రచారమాయలో పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఎన్నికలను ప్రజలు నాయకులు ప్రజలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలిపే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రతాప్ కుమారెడ్డి నిర్ణయాలను సంపూర్ణంగా ఆమోదించి ప్రతి ఒక్కరూ నిరంతరము కష్టపడాలని గెలిచిన తర్వాత ప్రతాపరెడ్డి ఉన్నత స్థానం లభిస్తుందని, కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం ఖాయమని బీదా మస్త్రావు తెలిపారు. నాయకులు కార్యకర్తలు, తటస్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధిని క్షుణ్ణంగా వివరించి మరలా వైసిపి కి ఓట్లు వేసే విధంగా ఒప్పించాలని కోరారు. వార్డుల్లో గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా చేయాలని ఉన్న కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకొని ,కాలాక్షేపం చేయకుండా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని తాను కూడా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, వార్డు ఇన్చార్జిలు, గృహ సారథులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులపై బిఎల్ఓలు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలి: తహసిల్దార్ శ్రీనివాస శర్మ.



**చిట్టమూరు మేజర్ న్యూస్** ఎన్నికల విధులపై బిఎల్ఓలు అవగాహన పెంపొందించుకుని అప్రమత్తంగా ఉండాలని చిట్టమూరు తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ ఆదేశించారు. మంగళవారం శ్రీశక్తి భవనంలో బిఎల్ఓలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు,సలహాలు అందించారు. బిఎల్ఓలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికలసమయంలో పర్యవేక్షణకు విచ్చేసే అబ్జర్వర్లుకు పోలింగ్ కేంద్రాలపై సమగ్ర సమాచారం అందించేలా బిఎల్ఓలు వ్యవహరించాలన్నారు.ఎన్నికల విధుల్లో ఎటువంటి పొరబాట్లు జరిగినా క్రమశిక్షణా చర్యలు తప్పవన్న ఆయన ఓటర్ల జాబితా పరిశీలన నుండి,ఓటర్లకు అవసరమైన వసతుల ఏర్పాటు, ఎన్నికల వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు.గుర్తించిన సమస్యాత్మక,అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టితో మరింత అవగాహనతో ఉన్నత స్థాయి అధికారులతో సంప్రదింపులు జరిపి ఎన్నికల నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి విజయలక్ష్మి, రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నిరంజన్,ఆర్ఐ మధులత, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## అట్టహాసం గా వై ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** వైకాపా ముఖ్య నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి దాతృత్వంతో నిర్వహిస్తున్న వై ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో అట్టహాసం గా ప్రారంభం అయ్యాయి. మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్, ప్రభు అర్ముగం,చెరుకూరు మురళీ ల నేతృత్వం లో ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్ ను గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు బూదురు గురవయ్య తొలి బ్యాటింగ్ చేయగా వైకాపా యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి బౌలింగ్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు కొండల విద్యాసాగర్, ప్రభు అర్ముగం,చెరుకూరు మురళీ, కొట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్తధనాన్ని తీసుకొస్తాం-రాష్ట్ర అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్.

**నెల్లూరు మేజర్ న్యూస్:** రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర పదాధికారుల సమావేశం స్థానిక మాగుంట లేఅవుట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11.00 గంటలకు జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిగా రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, బ్రోకర్లు,మధ్యవర్తులు అనే వివిధ రకాల బాధ్యతలతో వ్యాపారం చేస్తున్నారని అన్నారు.అలాగే వెంచర్ల యాజమాన్యాలు, బిల్డర్స్, కొనుగోలు, అమ్మకం దారులు ప్రధానంగా వున్నారని, ముఖ్యంగా రైతులు ప్రధాన పాత్ర పోషిస్తున్నరన్నారు. కావున దీనికి తమ సమస్త సమన్వయ కర్తగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

కావున పైన చెప్పిన వారందరినీ సభ్యులుగా చేర్చుకుని అందరి సలహాలు సూచనలు తీసుకుని దానికి అనుగుణంగా పనిచేసి అందరి మన్ననలు పొందాలన్నారు. అలాగే నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, నుడా, రెవెన్యూ అధికారులును నిరంతరం కలిసి సమస్యలను పరిశీలించడం, పరిష్కార మార్గాలను చూపుతామన్నారు.అలాగే రాబోవు కాలంలో చేయబోయే



కార్యక్రమాలపై కూడా రూపొందించామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరు ధనేష్ నాయుడు, కార్యదర్శి దామెర్ల శివప్రసాద్, కోశాధికారి కోసూరు వెంకట సుధీర్, కార్యవర్గ సభ్యులు సిహెచ్ నరేష్ యాదవ్, తాళ్ళ పెంచెలకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# ఏపీయస్ఐడీసీ డైరెక్టర్ గా తలారి విఠల్ బాబు

### ఎంపీ, రూరల్ ఇంచార్జ్ ఆదాలకు ప్రత్యేక కృతజ్ఞతలు

నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...... ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ గా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు తలారి విఠల్ బాబును నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలతో విఠల్ బాబును ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. ఆయన ఈ పదవిలో రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారు. తనకు రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవి వచ్చేందుకు కృషి చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తలారి విఠల్ బాబు తెలిపారు. అదే విధంగా పూర్తి సహకారం అందించిన నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని విఠల్ బాబు తెలిపారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి



చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం తలారి విఠల్ బాబు జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. విఠల్ బాబు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఐడీసీ డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

### సర్పంచులపై జగన్ కు కనికరం లేదు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**రాష్ట్రములో ఉన్న గ్రామ పంచాయతి సర్పంచులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి కనికరం లేదని సర్పంచ్ ల సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్ అన్నారు.మంగళవారం విజయవాడ నందు రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ విధులు నిధులు కొరకు ఎన్ని పోరాటాలు ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు మండిపడ్డారు. సర్పంచ్ లకు రావాలసిన పంచాయతీ నగదును తన పొట్టన పెట్టుకొని మా కడుపులు కొట్టారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ లు ఈ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారని వారు తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని తుంగలో తొక్కి ఒడించేదానికి మేము సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు.సియం జగన్ మెహన్ రెడ్డి రాష్ట్రములో పరిపాలన చేయడం లేదని వ్యాపారం చేసుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో కలవకోలు మునేష్ తదితరులు పాల్గొన్నారు.

### రెండు ఆలయాలలో చోరీ..



**సంగం. (మేజర్ న్యూస్.)**సంగం మండలం అనసూయ గ్రామం లో రెండు ఆలయాలలో చోరీ మంగళవారం జరిగింది. గ్రామం లోని రాముల వారి ఆలయం,వినాయకుడి గుడి లో దుండగులు హుండీలు ఎత్తుకెళ్ళి నగదు చోరీ చేశారు.ఆలయ నిర్వాహకులు ఉదయాన్నే ఆలయానికి వచ్చి చూసే సరికి తలుపులు పగులకొట్టి యుండటాన్ని గమనించి చోరీ జరిగిందని గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొత్తం రెండు ఆలయాల్లో కలిపి 15000 రూపాయలు ఉంటుందని గ్రామ పెద్దలు తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు.

### "డా"జనార్దన్ రెడ్డి కి 89వ జయంతి కి ఘన నివాళులు.



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్** మాజీముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ నేదురు మల్లి జనార్ధన్ రెడ్డి 89వ జయంతి సందర్భంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మురళీధర్ ఘన నివాళులు అర్పించారు. గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొడవలూరు భత్తవత్సల రెడ్డి , ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం,సిసి రోడ్ల నిర్మాణాలు చేపడతాం. తెలుగుదేశం పార్టీని ఆదరించండి: గణపర్తి కిషోర్ నాయుడు

### సోమసముద్రం అగ్రహారం,కోగిలి వడ్డికండ్రిగలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం.

**చిట్టమూరు మేజర్ న్యూస్** కోగిలి పంచాయతీ పరిధిలోని సోమసముద్రం అగ్రహారం, వడ్డికండ్రిగ గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి,సిసి రోడ్ల నిర్మాణాలకు కట్టుబడి పని చేస్తామని తెలుగుదేశం పార్టీని ఆదరించాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు కోరారు.మంగళవారం చిట్టమూరు మండలం కోగిలి పంచాయితీలో పార్టీ గ్రామ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్,బూత్ కన్వీనర్లు కమతం చెంగయ్య, తీపలపూడి ఉదయ్ స్థానిక నాయకులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపాలనలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని,స్థానిక మౌలిక వసతులకు శాశ్వత పరిష్కారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.2024 ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అధికారంలోకి రాగానే అభివృద్ధికి పని చేస్తామన్నారు. చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచి,ఆదరించి గెలిపించాలని



అభ్యర్థించారు.అంతకు ముందు సోమసముద్రం అగ్రహారంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మురళి,కల్లూరు మణి,బల్లి ఉదయ్, గణపతి,కావలి సునీల్,హరిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలీబాల్ విజేతగా గుమ్మల దిబ్బ జట్టు.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 20( మేజర్ న్యూస్)** అదానీ ఖేల్ రత్న వాలీబాల్ విజేతగా గుమ్మలదిబ్బ జట్టు నిలిచింది. ఈ విషయాన్ని మంగళవారం అదానిఫౌండేషన్ మీడియాకు తెలిపింది. ఫైనల్ లో తమ్మినపట్నం, గుమ్మలదిబ్బ మధ్య జరిగిన హెూరాహెూరి పోటీలో గుమ్మలదిబ్బ గెలిచిప్రథమ స్థానంలో నిలిచింది .ద్వితీయ స్థానంలో తమ్మినపట్నం జట్టు నిలిచింది. టోర్నీ లో పాల్గొన్న క్రీడాకారులు అదానీ ఫౌండేషన్ యాజమాన్యం కి ధన్యవాదాలు తెలిపారు. అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజేతలకు ట్రోఫీ అదించండం జరిగింది.ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, మురళి ,షాహుల్ హమీద్, అదానీ ఫౌండేషన్ హెచ్ ఓ డి రాజేష్ రంజన్ పాల్గొన్నారు.




# గౌతంరెడ్డి వర్ధంతి సభ ను జయప్రదమ్ చేయండి. మాజీ ఎంపీ మేకపాటి

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మేకపాటి గౌతమ్ రెడ్డి ద్వితీయ వర్ధంతి వ్యవసాయ కళాశాల్లో నిర్వహిస్తుండడంతో కళాశాలకు రాజమోహన్ రెడ్డి చేరుకుని .ఏర్పాట్ల పరిశిలనవశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ వర్ధంతి సభకు ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలనుండి ప్రజలు హాజరవుతారన్నారు. గౌతమ్ రెడ్డి మనమద్యలేకపోవడం బాధకరమన్నారు. అప్పుడే రెండు సంవత్సరాలు జరిగిపోయాయన్నారు. ఈసందర్భంగా కళశాల ఆవరణలో మెమోరియల్ నిర్మిం చాలనే ఉద్దేశ్యంతో బుధవారం పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ప్రారంభం సందర్భంగా సంగీత విభావరీ, నాగపణిశర్మ ప్రవచనాలు, సింగర్స్ తో అన్నమాచార్య కీర్తనలు, భక్తిగీతాలు ఆలపివడం, మహేశ్వరీతో భరతనాట్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆహ్వానితులకువచ్చిన ప్రజాని కానికి భోజనవసతి సౌకర్యం, ప్రత్యేకంగా మహిళలకు చి రుకానుక అందిస్తామన్నారు. వర్ధంతి కార్యక్ర మంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలన్నారు. సుమారురూ. 7 కోట్ల వ్యయంతో నిర్మించే గౌతమ్ రెడ్డి మెమోరిల్ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. మెమోరియల్, పార్క్ ఏర్పాటుకు 3ఎకరాలస్థలం కేటాయించారన్నారు. కళాశాల ఎదుటగౌతమ్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. కళాశాల ఏర్పాటుకు



సీఎం జగన్మోహన్రెడ్డి ఎంతో సహాయసకారాలు అందించాడన్నారు. భవిష్యత్లో వ్యవసాయ విశ్వవిద్యాలయంగా ఏర్పాటు చేయించేందుకు కృషిచేస్తామన్నారు. ఉదయగిరి మెట్టప్రాం తంలో సన్న, చిన్నకారు రైతులు వున్నార న్నారు. రానున్న రోజుల్లో ఈప్రాంతానికి పోలవరం నీరు: వెలిగొండ ద్వారా ఈప్రాంతానికి తాగు, సాగునీటి సమస్య తీరడంతోపాటు సస్యశ్యామలంగా వుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కళాశాలడిన్ గోపికృష్ణ, జడికో–ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, నాయకులు అక్కి, భాస్కరరెడ్డి, అశోక్ కుమార్, షర్ఫుద్దీన్ తదితరులు

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత



**ఉదయగిరిమేజర్ న్యూస్.**అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కావలి సబ్ డి ఎ ఫ్ ఓ వి.రాజశేఖరబాబు పేర్కొన్నార. ఆయన మంగళవారం స్థానిక అటవీ శాఖ రేంజి కార్యాలయంలో రేంజిపరిధిలోని బీట్అధికారులతోస మావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేంజి పరిధిలో ఎర్రచందనం అక్రమరవాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రానన్న వేసవిని దృష్టిలోవుంచుకుని అడవులు అగ్నికి ఆహుతికాకుండా, వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రేంజ్ పరిధిలని వివిఎస్ఎస్ఈపరిధిలో కటింగ్ అయిన జామాయిల్ వి వరాలు సేకరించారు. ప్లాంటేషన్లలో నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేంజి అధికారి తుమ్మల ఉమామహేశ్వర రెడ్డి, డీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..

### వాకాడులో మాజీ సి యం నేదురుమలి జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వాకాడు మేజర్ న్యూస్**తిరుపతి జిల్లా వాకాడులోని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నివాసంలో మంగళవారం దివంగత మాజీ సియం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 89 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.జనార్దన్ రెడ్డి సతీమణి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజలక్ష్మి శాసనమండలి సభ్యులు మేరీగ మురళిధర్, నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, కొడవలూరు దామోదర్ రెడ్డి, దువ్వూరు అజిత్ రెడ్డి, దువ్వూరు మధు రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వాకాటి జనార్దన్ రెడ్డి,దువ్వూరు భార్గవ్ రామ్,పెళ్లూరు రాజా రెడ్డి,కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు చెందిన నేదురుమల్లి అనుచరులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు జనార్దన్ రెడ్డికి నివాళులు ఆర్పించారు.

## నారికేళ్ళపల్లి గ్రామంలో..... జనసైనికులు ప్రచారం.



**ముత్తుకూరు ,ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్)** మండలంలోని నారికేల్లపల్లి గ్రామంలో మంగళవారం జనసైనికులు ప్రచారం చేశారు. కృష్ణపట్నం పోర్ట్ ను కాపాడుకోవాలంటూ అదే విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో పోటీ చేసేటటువంటి తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ బాబు ప్రచారం చేశారు. ఆయనతోపాటు వీర మహిళ వాణి భవాని, స్థానిక జనసైనికులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కంటైనర్ టెర్మినల్ విషయంపై గ్రామస్తులకు సమగ్రంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

### ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు.

### -21 వ తేదీ నుండి ఇంటర్ హాల్ టికెట్స్-

### ఇంటర్మీడియేట్ ప్రాంతీయపర్యవేక్షణాదికారి.ఏ.శ్రీనివాసులు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లాలో జరిగినఇంటర్మీడియేట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఇంటర్మీడియేట్ బోర్డ్ ప్రాంతీయపర్యవేక్షణా దికారి డా. ఏ.శ్రీనివాసులు తెలియజేశారు.05/02/24 నుండి ప్రారంభమైన వొకేషనల్ ప్రాక్టికల్స్ 23 కేంద్రాలలో 3 విడతలలో జరుగగా మొత్తం 1954 మంది, 11/02/24 నుండి ప్రారంభమైన సైన్స్ ప్రాక్టికల్స్ 128 కేంద్రాలలో 2 దఫాలుగా జరుగగా 19,567 మంది ఉదయం మరియు మధ్యాహ్నం పరీక్షలకు హాజరయ్యారని అర్ ఐ వో తెలిపారు. ఈ పరీక్షాకాలంలో జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి 45 కేంద్రాలను , అర్ ఐ వో 42 కేంద్రాలను, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు 58 కేంద్రాలను,ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 61 కేంద్రాలను సందర్శించి మొత్తం 206 పరీక్షా కేంద్రాలలో పరీక్షల సరళిని పర్యవేక్షించడమే కాకుండా, అవసరమైన చోట సెషన్ పూర్తి సమయాన్ని వెచ్చించి మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.మార్చి 1 వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియేట్ థియరీ పరీక్షలకు 21 వ తేదీ నుండి కళాశాల లాగిన్ లలో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని, విద్యార్థులు సంబంధిత కళాశాలల నుండి హాల్ టికెట్లు పొందవచ్చునని అర్ ఐ వో శ్రీనివాసులు తెలిపారు. హాజరు శాతంతో నిమిత్తం లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి సౌరభ్ గౌర్ గతంలోనే ఆదేశాలు జారీ చేశారనిబీ హాజరు నెపంతో కానీ, ఫీజులు చెల్లించలేదని సాకుతో గాని ఏ కళాశాల యాజమాన్యమైన విద్యార్థులకు హాల్ టికెట్లు నిరాకరిస్తే బోర్డు నిబంధనల మేరకు అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఈ సందర్భంగా అర్ ఐ వో హెచ్చరించారు. 25వ తేదీ తర్వాత హాల్ టికెట్లు పబ్లిక్ డొమైన్ లలో లభ్యమవుతాయని, ప్రిన్సిపాల్ సంతకం లేకుండానే డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్లతో పరీక్షలకు హాజరు కావచ్చునని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని ఆయన కోరారు.

### అదానీ వాలీబాల్ టోర్నీ విజేత గుమ్మళ్లదిబ్బ

**గూడూరు, మేజర్న్యూస్**అదానీ ఖేల్ రత్న వాలీబాల్ విజేతగా గుమ్మళ్లదిబ్బ జట్టు నిలిచింది. అదాని పోర్ట్ పరిధిలో నిర్వహించిన టోర్నమెంట్లో తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. తమ్మినపట్నం గుమ్మళ్లదిబ్బ మధ్య జరిగిన హెూరా హెూరీ పోటీలో గుమ్మళ్లదిబ్బ విజేతగా నిలిచింది. టోర్నీ లో పాల్గొన్న క్రీడాకారులు అదానీ ఫౌండేషన్ యాజమాన్యం కి ధన్యవాదాలు తెలిపారు. అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజేతలకు ట్రోఫీ అదించండం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, మురళి, షాహుల్ హమీద్ మరియు అదానీ ఫౌండేషన్ హెచ్ఓడి రాజేష్ రంజన్ పాల్గొన్నారు.

# ప్రజాసేవకులకు వందనం -ఎంపీ ఆదాల





### నిస్వార్ధసేవకు నిండు మనస్సుతో అభినందనలు

### 1, 2, 12,17, 18, 19 డివిజన్ల వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలతో సత్కారం

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్..,** నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం తరఫున పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లు అందరికీ శుభాభివందనాలు తెలియజేస్తున్నానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నిస్వార్ధంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలు అందిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులను నిండు మనసుతో అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మానవసేవే మాధవ సేవగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనలో కీలకభూమిక పోషిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులకు భవిష్యత్తులో మంచి మేలు జరుగుతుందని ఆ దిశగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నిస్వార్ధంతో ప్రజా సేవలందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను, పథకాలను ఎప్పటికప్పుడు అవినీతి రహితంగా, ఎటువంటి దళారీ వ్యవస్థకు చోటు లేకుండా ముఖ్యమంత్రి జగనన్నకు సైనికులుగా నిలబడిన గ్రామ, వార్డు, సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్ల అందరిని మనస్ఫూర్తిగా మరోసారి అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ లోని పరమేశ్వరి కళ్యాణమండపంలో 1, 2, 12,17, 18, 19 డివిజన్ల వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులు పొందిన వాలంటీర్లకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రశంస పత్రాలు, షీల్డ్స్ అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి, క్లస్టర్ -1 అధ్యక్షుడు ముడియాల రామిరెడ్డి, 1, 2 డివిజన్ల కార్పొరేటర్లు జానా నాగరాజ్ గౌడ్, పి రామ్మోహన్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి,లేబురు పరమేశ్వర్ రెడ్డి, వాల్మీటి లక్ష్మీ నర్సారెడ్డి నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, నెల్లూరు ప్రసన్న కుమార్ రెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, పాముల రమణయ్య, 18 వ డివిజన్ కార్పొరేటర్ టి అశోక్ కుమార్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ధారా వంశీ, 19వ డివిజన్ ఇన్చార్జిలు వారాల లక్ష్మీనారాయణ, పచ్చ రవి, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తదితరుల తో పాటు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా వైఎస్ఆర్సీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ లక్ష్మీసునంద వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డు సచివాలయాల సిబ్బంది, సన్మాన గ్రహీతలైన వాలంటీర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పాలనలో ముస్లింల వికాసం : సోమిరెడ్డి

### మనుబోలు సీ.పి.ఆర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి ముస్లీం మైనారిటీల ఆత్మీయ సమావేశం






**నెల్లూరు,మేజర్న్యూస్:** తెలుగుదేశం హయాంలోనే మైనార్టీల వికాసం జరిగిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మనుబోలు పట్టణంలోని సీ.పి.ఆర్ కళ్యాణ మండపంలో సర్వేపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎస్.కె. అమీర్ బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ముస్లీం మైనారిటీల ఆత్మీయ సమావేశం జరిగింది. స్థానిక హైవే నుంచి కళ్యాణ మండపం వరకు ఒక కిలోమీటర్ మేర , టీడీపీ నాయకులు,మైనార్టీ నాయకులంతా కలిసి ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సోమిరెడ్డి మాట్లాడుతూ, విద్య ద్వారానే వికాసం సాధ్యమని భావించిన చంద్రబాబు ముస్లింలలో విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేశారన్నారు. విదేశీ విద్యకు పెద్దఎత్తున సాయం అందించి ముస్లిం విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. ముస్లింల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపారన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థిక సాధికారతకు చేయూతనిచ్చారన్నారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం ఆడపిల్లల పెళ్లికి సాయం చేశారన్నారు. పవిత్ర రంజాన్‌కు కానుకలు అందించడంతో పాటు మసీదుల నిర్మాణం, మరమ్మతులకు నిధులు కేటాయించారన్నారు.ఇమాం, మోజామ్‌లకు వేతనాలు అందించిన ఘనత చంద్రబాబుదన్నారు. హజ్ యాత్రకు ఆయన చేసిన సాయం మరువలేనిదన్నారు. చంద్రబాబుతోనే మైనార్టీల మనుగడ సాధ్యమని, ఆయన వెంట నడిచి ముస్లింలు తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. వైసీపీ పాలనలో ముస్లింల కోసం ఏమేర వెచ్చించారో వైసీపీ నాయకులను నిలదీయాలని ఆయన సూచించారు. ఎన్టీఆర్, చంద్రబాబులు లౌకిక పాలకులని, వారి పాలనలోనే అన్ని వర్గాలకు శ్రేయస్కరమన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన స్టేట్ మైనారిటీ నాయకులు మౌలానా మస్తాక్, నాగుళ్ మీరా మాట్లాడుతూ, జగన్ పాలనలో ముస్లింలపై దాడులు పెరిగాయన్నారు. మైనార్టీల అభ్యున్నతిని గాలికి వదిలేసిన జగన్ వారికి కేటాయించిన నిధులు సైతం పక్కదారి పట్టించాడని ఆరోపించారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పాలని కోరారు.

## ఫ్యానే లేకుండా చేసేందుకు ప్రజలు సిద్ధం.. కావలి టిడిపి ఇన్చార్జ్ కావ్య కృష్ణారెడ్డి .



కావలి మేజర్ న్యూస్ కావలి పట్టణం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి రాబో 2024 ఎన్నికల్లో కనిపించకుండా చేసేందుకు జనం బాగాకసితో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలపై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని అందుకు వైసిపి మీరు సిద్ధమా.. అని నేతలకు సవాల్ విసిరారు అభివృద్ధిపై చర్చికి రావాలంటూ తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విసిరిన సవాల్ కు వైసిపి నేతలు ఇంతవరకు స్పందించలేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అమలు చేసిన 120 కి పైగా సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలో రాగానే రద్దు చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం అనగానే నిరుద్యోగ భృతి, ఇన్నోవా కార్లు, పసుపు, కుంకుమ, రుణమాఫీ, చంద్రన్న బీమా, అమరావతి, పోలవరం, పట్టిసీమ లక్ష 50 వేల ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, 16 లక్షల కోట్లు పెట్టుబడులు, పది లక్షల ఉద్యోగాలు చంద్రన్న కానుక, ఇలాంటి ఎన్నో గుర్తొస్తాయని ఆయన తెలిపారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి పాలన గురించి చెప్పాలంటే గొడ్డలి పోటు,కోడి కత్తి ఇసుక ,మట్టి దోపిడీ, సంపూర్ణ మద్యపాన నిషేధం, పింక్, డైమండ్ వారంలో సిపిఎస్ రద్దు, ప్రతిఏటా మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ ఇలాంటి ఉత్తుత్తి మాటలు తప్ప ఇంకేమీ కనిపించలేదని తెలిపారు. ఓటమిని ముందుగానే గ్రహించిన జగన్మోహన్ రెడ్డి 77 మంది ఎమ్మెల్యేలను బదిలీలు చేశారని, మిగిలిన వారిని కూడా మరో 50 రోజుల్లో మడత పెట్టేందుకు జనం ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు కలలో కూడా మర్చిపోరని 10 రూపాయలు ఒక చేత్తో ఇచ్చి ₹100 దోచుకోవడమే జగన్ రెడ్డి సంక్షేమమా... అని ప్రశ్నించారు. రాబోయే 2024 ఎన్నికల్లో వైసీపీకి ఘోర ప్రారంభం తప్పదని ,మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రాన్ని సరైన మార్గంలో నడిపిస్తారని తెలిపారు.

### రైతు నాయకుడు పై జరిగిన దాడిని ఖండించిన కండ్లగుంట .



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్ర రైతు అధ్యక్షులు వివాద రహితుడు మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి పై జరిగిన దాడిని సోమశిల మాజీ ప్రాజెక్ట్ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో దాడులు చేసి ప్రజలను భయపెట్టడం రాజకీయాల్లో సాంస్కృతికి స్వస్తి పలకాలని ఇది మంచి పద్ధతి కాదని పిరికిపందల చర్య అని తెలిపారు. శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర నాయకుడిగా ఎదగడం రైతుల కార్యక్రమాలను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడం ఊరవలేకనే ఆయనపై దాడి చేశారని, తను చేస్తున్న ప్రజా సమస్యలపై గడమెత్తుతున్న ఆయన్ను హత్య చేయాలని పథకం ప్రకారం ఈ దాడి చేశారని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. మరల ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.